తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
20 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

# నేరస్థులకు శిక్ష పడేలా చేయాలి : కమిషనర్ గౌస్ ఆలం..

**నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో కృషి చేయాలి**

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**




**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ ప్రాసిక్యూషన్ విభాగం పనితీరును సమీక్షించేందుకు జిల్లా ప్రాసిక్యూషన్ రివ్యూ కమిటీ సమన్వయ సమావేశం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అధ్యక్షతన నిర్వహించబడింది. కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం రోజు ఈ సమావేశం జరిగింది.

**నేరస్థులకు శిక్ష పడేలా సమన్వయంతో కృషి చేయాలి**

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, నేరస్థులకు శిక్షలు పడే శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. నూతన చట్టాల కనుగుణంగా నేరాలకు శిక్షలు పడేలా సాంకేతికతను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. నేరం చేస్తే నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆయన సూచించారు.

**లోక్ అదాలత్‌లో 3130 కేసుల పరిష్కారం**

ఈ నెల 13న జరిగిన లోక్ అదాలత్‌లో 3130 కేసులను పరిష్కరించినందుకు అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ డి. శరత్ , అడిషనల్ పీపీ, పీపీ లు జి.లక్ష్మణ్, రంజిత్ కుమార్, వీరాస్వామి లతో పాటు ఏసీపీ జి. శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ తిరుమల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థాయిలో నిలపాలి : జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థాయిలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉపాధ్యాయులను సూచించారు.జిల్లా కలెక్టర్ శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ బోధనాభ్యాసన సామాగ్రి మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మేళాను ప్రారంభించారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి 250 మంది ఉపాధ్యాయులు బోధనాభ్యాసన సామాగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న మిగతా 7లో



# ఎగిసిపడిన మిషన్ భగీరథ నీరు

**నిజాంసాగర్ సెప్టెంబర్ 19(జనంసాక్షి)**

నిజం సాగర్ మండలంలోని వెలగనూరు గ్రామ శివారులో జాతీయ రహదారి 161 పక్కన గల మిషన్ భగీరథ నీటి పైపులకు లీకేజీ ఏర్పడి నీరు భారీగా ఎగిసిపడింది. ఈ విషయాన్ని గమనించిన హైవే సెక్యూరిటీ సిబ్బంది మిషన్ భగీరథ సిబ్బందికి సమాచారం అందించారు. నీటి ప్రవాహం భారీగా ఎగిసి పడడంతో వాహనదారులకు ఇబ్బంది ఏర్పడింది. లీకేజీ ఏర్పడి సుమారుగా 30 అడుగుల ఎత్తు వరకు నీరు ఎగిసి పడింది. దీని ద్వారా భారీగానీరు వృధా పాలయింది. సంఘటన స్థలానికి మిషన్ భగీరథ సిబ్బంది చేరుకొని మరమ్మతర నిర్వహించారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో నిర్లక్ష్యమేలా..?

○పక్క నియోజకవర్గాల్లో 3,500 మంజూరు చేస్తే ఇక్కడ చేసింది 1,500 లోపే..!

○మిగిలిన ఇండ్లకు దసరా లోపు ప్రెసిడెంట్ పత్రాలు ఇచ్చి ఇండ్లకు ముగ్గులు పోయించాలి

○విలేకరుల సమావేశంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



7

# ప్రభుత్వం పెద్దన్నలా వ్యవహరిస్తుండగా రోటరీ, ఆపి లాంటి సంస్థలందిస్తున్న వైద్య శిబిరాలు ప్రజలకెంతో ఉపయోగకరం!

**ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**




**రాయికల్ సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** ప్రభుత్వం పెద్దన్నలా వ్యవహరిస్తుండగా, రోటరీ,ఆపి లాంటి స్వచ్ఛందసంస్థలందిస్తున్న వైద్య శిభిరాలు ప్రజలకెంతగానో ఉపయోగపడుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని శుక్రవారం ఉదయం 11-30 గంటల ప్రాంతంలో ప్రారంభించి,పరీక్షల సరళిని జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరంలో సుమారు 100 మందికిపైగా మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోగా, 9 మందికి మామోగ్రఫీ పరీక్షలు, నలుగురికి ఎక్స్-రే పరీక్షలు, ఇద్దరు మహిళలకు పాప్ స్మెర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ...రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం,ముందస్తు పరీక్షలు ఉత్తమం అన్నారు. ప్రజలు రోజు వారీ జీవన విధానం,వ్యాయామం, వాకింగ్ ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. మూఢనమ్మకాలు నమ్మవద్దనీ, సైన్స్ ను నమ్మి ముందస్తు చికిత్స ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యం అన్నారు.. ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారా క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. ప్రధానంగా మిగతా 7లో

## సేవ పక్షంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం



గంభీరావుపేట సెప్టెంబర్ 19 (జనంసాక్షి):భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారి 75వ జన్మదినం పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా వెంకటాద్రి చెరువు కట్ట బతుకమ్మ ఘాటు వద్ద గల పురాతన ఆంజనేయ స్వామి గుడి వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ సేవ పక్షం కన్వీనర్ పత్తి స్వామి మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్" విగ్నేష్ గౌడ్ కోక్ కన్వీనర్లు ఎలేందర్ శ్రీనివాస్ చారి నాయకులు సర్వోత్తమ్ కిషన్ రావు దేవరాజు దేవేందర్ నాయక్ నవీన్ రాజేష్ నరేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాలలో పోషక మాసం వారోత్సవాలు



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనంసాక్షి)నేటి నుండి అంగన్వాడి కేంద్రాలలో పోషణమాసం వారోత్సవాలు ప్రారంబమయ్యాయి.ఈ వారోత్సవాలు నెల రోజులపాటు అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తుంటారు. అన్ని అంగనవాడి కేంద్రాలలో రోజు ఒక కార్యక్రమం చేస్తుంటారు.వేములవాడలోని అంగన్వాడి కేంద్రాల్లో కార్యక్రమం ప్రారంభిం చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ సౌందర్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో దొరికే ఎక్కువ పోషక పదార్థాలను తీసుకోవాలన్నారు.మునిగాకు,పప్పులు ఎక్కువగా తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ, సిబ్బంది రాజ్ కుమార్, గాంధీనగర్,జాతాగ్రౌండ్, బద్దిపోచమ్మ వీది, ఓల్డ్ అర్బన్ కాలనీ అంగనువాడి సెంటర్ల నిర్వాహకులు,పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉల్లాసు పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం



ముస్తాబాద్ సెప్టెంబర్ 19 (జనం సాక్షి): ముస్తాబాద్ మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని ఉపాధ్యాయులకు మండలంలోని అన్ని గ్రామాల, వివోఏలకు నవభారత సాక్షరత కార్యక్రమం (ఉల్లాసు )పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు ఇట్టి కార్యక్రమం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో చదువురాని వారికి 15 నుంచి 65 ఏళ్ల వయసు వారికి సాయంత్రం వేళలో చదువు నేర్పటం పూర్తిస్థాయి అక్షరాస్యత మండలంగా చేయడం కోసం ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇట్టి శిక్షణ కార్యక్రమానికి ఆర్పీలుగా రాజన్న వ్యవహరించారు ఇట్టి కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు అన్ని గ్రామాల వివోఏలు, ఎమ్మార్సీ సిబ్బంది, సి ఆర్ లు పాల్గొన్నారు

## విద్యోదయ విద్యాసంస్థలో ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 19 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థలో హాస్టల్ కాంపస్ నందు ముందస్తు సద్దుల బతుకమ్మ సంబరాలు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్,అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి యేబూషి మహలక్ష్మి గారల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్ సద్దుల బతుకమ్మ పండుగను ఉద్దేశించి మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ అనేది తెలంగాణలో 9 రోజులుజరుపుకుంటారన్నారు.బతుకమ్మ పండుగ చివరి రోజు జరుపుకునే ఘట్టం బతుకమ్మను రంగురంగుల పూలతో అలంకరించి ప్రత్యేకమైన నైవేద్యాలతో (సద్దులు) అమ్మవారికి సమర్పిస్తారన్నారు.ఆ తర్వాత భక్తితో కూడిన సంప్రదాయాల పాటలు,డప్పు వాయిద్యాలతో బతుకమ్మను చెరువు లేదా నదిలో నిమజ్జనం చేస్తారన్నారు.ఈ కార్యక్రమాన్ని మేనేజింగ్ డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్,అకాడమిక్ డైరెక్టర్ శ్రీమతి యేబూషి మహలక్ష్మి ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేశారన్నారు.



# పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ విరాళం




**రాయికల్ సెప్టెంబర్19( జనం సాక్షి):** ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీ గద్దె గంగాధర్- శైలజ దంపతులు 30 వేల విలువ కలిగిన వాటర్ ప్యూరిఫైయర్ ను జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల రాయికల్ కు అందించడం జరిగింది. జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజ గౌడు ఈ ప్యూరిఫైయర్ ను ప్రారంభించారు మరియు ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజ గౌడ్ మాట్లాడుతూ... సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్య అనే ఆయుధం ద్వారానే ఉన్నత స్థాయికి ఎదగగలమని విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని మంచి భావిభారత పౌరులుగా ఎదగాలని తెలిపారు. దాత శ్రీ గద్దె గంగాధర్ మాట్లాడుతూ... ఇదే పాఠశాలలో చదువుకొని ఈ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ను అందించడం ఆనందంగా ఉందని, విద్యార్థులు బాగా చదువుకొని సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ... ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలు నాటాలనిపర్యావరణపరిరక్షణ బాధ్యత అందరిదని తెలియజేస్తూ వాటర్ ప్యూరిఫైయర్ అందించిన శ్రీ గద్దె గంగాధర్ ని మండల విద్యాశాఖ తరఫున అభినందించారు.లఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, మల్లేశం, గంగాధర్, రవీందర్ ,గంగ జమున, సత్యనారాయణ, అలీరాజా, నాగరాజు, తిరుమల, గంగాధర్, వనిత, శివానందం, పద్మజ, శ్రీకాంత్, రాము మరియు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి రెండు గట్ల వాగు మరమ్మత్తులతో నాగారం చెరువు సస్యశ్యామలం

### మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి



**రుద్రంగి సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో గల దట్టమైన అటవీ ప్రాంతంలో రెండు గట్ల వాగు బ్రిడ్జిని, కాలువను, చెక్ డ్యామ్ ను మరమ్మత్తులు చేయడం వల్ల నాగారం చెరువులోకి పుష్కలంగా నీరు చేరి దాదాపు రెండు వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆనాటి స్వర్గీయ రుద్రంగి గ్రామ సర్పంచ్ చేలుకల గంగరాజయ్య మరియు నేటి వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు కలిసి రెండు గట్ల వాగును గత 20 సంవత్సరాల క్రితం పరిశీలించారు.అప్పటి వారి ఆలోచన మేరకు ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మదిలో ఉన్న ఆలోచనలను అమలు చేస్తూ శుక్రవారం అట్టి రెండు గట్ల వాగును పరిశీలించాలని అధికారులు నాయకులకు ఆదేశాలు ఇవ్వడంతో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి నాయకులు అధికారులతో కలిసి నాగారం చెరువు సమీపంలో ఉన్న రెండుగట్ల వాగు బ్రిడ్జిని కాలువలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెక్ డ్యాములు, కాలువలు, బ్రిడ్జి మరమ్మత్తుకు గాను కావలసినటువంటి ఎస్టిమేట్లను వేయాల్సిందిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ సూచన మేరకు జాయింట్ సర్వే ఫారెస్ట్ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ జాయింట్ సర్వే జరిపించి కావలసినటువంటి నిర్మాణం గురించి తగిన ఎస్టిమేట్లు వేయించి ఎమ్మెల్యే కి ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామని,ఈ రెండు గట్ల వాగు కాలువ తీసి మరమ్మతు చేసి చెక్ డాం పూర్తిగా నిర్మించి నాగారం చెరువులోనికి కాలువ ద్వారా నీరు వచ్చే విధంగా చేయాలని ఇరిగేషన్ అధికారులు ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ఇట్టి చెక్ డ్యాములు, బ్రిడ్జి, కాలువలు నిర్మాణానికి దాదాపు 50 లక్షల రూపాయల నిధులు అవసరమవుతాయని అట్టి నిధులను తక్షణమే మంజూరు చేసి రైతులకు త్రాగునీరు అందే విధంగా కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రైతుల పక్షాన విన్నవిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ.ఈ ప్రశాంత్,ఏ.ఈ నవీన్ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, కాంగ్రెస్ నాయకులు ఎర్రం గంగా నరసయ్య, కేసిరెడ్డి నర్సారెడ్డి, గండి నారాయణ, ఇప్ప మహేష్, సుమంత్ రాజిరెడ్డి, లింగంపల్లి నరసయ్య, సిరికొండ రవి తది తరులు పాల్గొన్నారు.

## భాజాప ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర 18 (జనంసాక్షి)** ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా బాజాప రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం వేములవాడ అర్బన్ మండలంలో భాజపా మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ అర్బన్ మండలంలోని గుర్రం వారిపల్లిలో హను మాన్ ఆలయం వద్ద స్వచ్ఛభారత్ నిర్వహించి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు చింతపల్లి వెంకటేశ్వం రావు,చింతపల్లి మోహన్ రావు, జింక అనిల్, అంజన్న యాదవ్, గుండెకర్ల లక్ష్మణ్,నర్సింగోజు శంకర్, గంట మహేష్, రెడ్డవేని శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కనే అతి పెద్ద గుంతలు

### అదుపు తప్పితే ప్రమాదమే



**రాయికల్ సెప్టెంబర్ 19(జనం సాక్షి ):**రాయికల్ మండలంలోని కట్క పూర్ నుండి జగిత్యాల వెళ్లే రోడ్డు మార్గంలో విరాపూర్ గ్రామ పరిధిలో రోడ్లు కు గుంతలు ఏర్పడ్డాయి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గతంలో ఉన్న దానికంటే అతిపెద్దగా గుంతలు రోడ్డుకు పక్కనే ఏర్పడడంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది గతంలో ఇదే ప్రదేశంలో ఓ వాహన ప్రమాదం జరిగి మృతి చెందిన సంగతి అందరికీ తెలిసింది అలాంటి దారణలు మళ్లీ పున వృతం కాకూడదు అంటే రోడ్డు రవాణా అధికారులు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని వాహన చోదకు లకు ప్రమాదంగా మారిన ఈ గుంతలను తక్షణమే పూడ్చవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఈ సమస్యలు తీర్చాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మున్నూరు కాపు మండల సమావేశం

**స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపులు సత్తా చాటాలి**

**మండల అధ్యక్షుడు బిక్షపతి**



**గంభీరావుపేట సెప్టెంబర్ 19 (జనం సాక్షి):**గంభీరావుపేట మండలం మున్నూరు కాపు మండల సంఘం అధ్యక్షులు మెకార్తి బిక్షపతి ఆధ్వర్యంలో సంఘ అభివృద్ధి కొరకు అన్ని గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులతో ముఖ్య నాయకులతో ప్రజాప్రతినిధులతో శుక్రవారం రోజు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మెకార్తి బిక్షపతి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి అన్ని సంఘాల అభివృద్ధి లక్ష్యంగా వివిధ సంఘాల అధ్యక్షులు పనిచేయాలని సంఘాలలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ప్రతి ఒక్కరం కలిసికట్టుగా ఉండాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామంలో ప్రతి పార్టీలో ఉన్నటువంటి మున్నూరు కాపు కులానికి సంబంధించినటువంటి నాయకులను వార్డు నెంబర్ నుంచి మొదలుకొని సర్పంచు ఎంపిటిసీలు జడ్పిటిసి అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా ఉండి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ సమావేశంలో గంభీరావుపేట మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిరి శెట్టి విజయ తిరుపతి మాజీ జెడ్పిటిసి కొమ్మిరిసెట్టి విజయ లక్ష్మణ్ మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు గంట అశోక్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గంధపు రాజు మాజీ సర్పంచ్ అక్క పెళ్లి బాలయ్య నాయకులు ఎర్ర నరసయ్య బోయన్న గారి లింగం ఐలేని కిరణ్ బాబు చిలుక ప్రశాంత్ సంఘాల అధ్యక్ష చిట్టంపల్లి అదువయ్య కార్యదర్శులు ఎర్ర శ్రీనివాసు బోయన్న గారి గురువయ్య గంధ శంకర్ పొన్నాల హనుమాన్లు పత్యం తిరుపతి కాసా అంతయ్య ముత్తయ్య పల్లె సత్తయ్య అంజయ్య గ్యారలాములు మేకార్తి మల్లేశం గంట శ్రీనివాసు మెకారతి భాను తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ స్థలాన్ని అక్రమంగా మార్చుకున్న కారోబార్



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 19 మనం న్యూస్...**మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామపంచాయతీకి ఆనుకొని ఉన్న గ్రామపంచాయతీ స్థలాన్ని అక్రమంగా తనపేరుపై మార్చుకొని తన పెద్ద నాన్న కుమారుడైన దుర్గయ్య భార్య మహేశ్వరి పేరిట అక్రమంగా 100 గజాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించి గ్రామపంచాయతీ స్థలాన్ని కబ్జా చేయడానికి కారోబార్ జోడు పోచయ్య ప్రయత్నం చేశాడని గ్రామస్తులందరూ గ్రామసభలో చర్చిస్తుంటే సదురు కారోబార్ జోడు పోచయ్య ఇష్టానుసారంగా వ్యవహరించి చేసుకుంటాను మీరెవరు నన్ను అడగడానికి అంటూ గ్రామసభలో గ్రామానికి చెందిన జోడు నర్సింహులపై దాడి చేశాడని అంతేగా కుండా ఇష్టానుసారంగా దుర్భాషలాడి ఏమి చేస్తారో చేసుకోండి అంటూ తన హోదా హుందా అధికారంతో గ్రామస్తుల అందర్నీ ధిక్కరిస్తూ గ్రామపంచాయతీ స్థలాన్ని కబ్జా చేస్తూ గ్రామంలో అనేక అరాచకాలు చేస్తూ గ్రామస్తులను భయంభ్రాంతులకు గురి చేస్తున్నాడని జప్తి జాన్కంపల్లి గ్రామస్తులు స్థానిక ఎంపీడీవో లలిత కుమారి వినతి పత్రాన్ని అందజేశారు.కావున ఇట్టి కారబర్ జోడు పోచయ్యను విధుల నుండి తొలగించాలని కోరుతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు .అంతేకాకుండా కారోబార్ జోడు పోచయ్య జప్తి జాన్కంపల్లి గ్రామంలో కారోబారుగా ఉద్యోగం చేస్తూ మరియు రామక్కపల్లి గ్రామంలో ఐకెపి సీఏగా కూడా విధులు నిర్వహిస్తున్నాడని ఒకే వ్యక్తి రెండు పదవులు చేయడం ఎంతవరకు సమంజసం అని జప్తి జాన్కంపల్లి గ్రామస్తులు తెలుపుతున్నారు.ఇట్టి విషయాన్ని పరిగణలోనికి తీసుకొని కారోబార్ జోడు పోచయ్యను విధుల నుండి తొలగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచయ్య,శివయ్య, పోచయ్య,నిజముద్దీన్,దత్తు, పద్మయ్య, సాయిలు, నర్సింలు ,లక్ష్మయ్య,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

**ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి**



**ఆర్మూర్,సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతుందని ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి అన్నారు.ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం అమ్రాద్ తండాలో జరుగుతున్న కబడ్డీ పోటీలను జ్యోతి వెలిగించి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అమ్రాద్ తండ వాసులు,నాయకులు, కబడ్డీ కమిటీ సభ్యులు వినయ్ కుమార్ రెడ్డిని, కాంగ్రెస్ నాయకులను ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో మాక్లూర్ మండల ప్రెసిడెంట్ రవి ప్రకాష్,ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీహరి నాయక్,ఆల్ ఇండియా ఆల్ బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రమావత్ నాయక్,ఆలిండియా బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కేతావత్ పీర్ సింగ్ నాయక్, సకారం, తారాచంద్,ఆనూరు పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పవన్ పండిత్,రాష్ట్రస్థాయి కబడ్డీ ప్లేయర్,రాంజీ,ధారాసింగ్,నాయకులు గంగాధర్ గౌడ్,మూడ్ గంగారం నాయక్,అర్గుల నరసయ్య,మాజీ ఎంపీటీసీ వెంకటేష్,ముల్లంగి అశోక్,జిమ్మీ రవి,డైరెక్టర్ శేఖర్, వెంకటగిరి ,గ్రామ సెక్రెటరీ తదితర నాయకులు,కార్యకర్తలు కార్యకర్తలు ,కబడ్డీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 19( జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ కు వినతిపత్రం అందించారు. పెండింగ్ బిల్లులు, గుడ్ల బిల్లులు చెల్లించాలని, గ్యాస్ స్టవ్ ప్రభుత్వమే సప్లై చేయాలని ఉచిత సిలిండర్, అందించాలని వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంఈఓ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు గొట్టె సంతోష, తాడేపల్లి దేవలక్ష్మి, నరసవ్వ, వెంకటవ్వ, రాజవ్వ, దివ్య లక్ష్మీనరసవ, భారతి, తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవాలు



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 19, (జనం సాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి ఆధ్వర్యంలో పోషణామాసోత్సవాలు నిర్వహిం చారు. సూపర్వైజర్ జి. కళావతి మాట్లాడు తూ వంట చేసేటప్పుడు పోషకాలు నష్టపో కుండా జాగ్రత్తలు తీసుకో వాలని చిన్నారుల తల్లులకు సూచించారు. నూనె పదార్థాలు, ఉప్పు, చక్కర లాంటివి తక్కువగా వాడాలని వివరించారు. తల్లులందరితో పోషణామాసంకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి. కళావతి, అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆర్. సంతోష్, బి. వినోద, ఆశా కార్యకర్త చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కు ఘన సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన మచ్చగిరి రాముని శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. గతంలో మచ్చగిరి రాము కమాన్ పూర్ ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శిగా, కమాన్ పూర్ ఉమ్మడి మండల అధ్యక్షులుగా, మంథని నియోజకవర్గ సభ్యత్వ ఇన్చార్జిగా, మొన్నటి ఎమ్మెల్సీ ఎలక్షన్ మంథని నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మచ్చగిరి రాము గమాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నా నియామకానికి సహకరించిన పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి కి, మాజీ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి కి, మం థని నియోజకవర్గ, కమాన్ పూర్ బిజెపి మండల సీనియర్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలెవరు నీటి వనరుల వద్దకు వెళ్లకూడదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన జిల్లాలోని అన్ని నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని ఈత కొట్టడానికి మరియు చేపలు పట్టడానికి నీటి వనరుల వద్దకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా ప్రజలకు సూచించారు. అనుకోని ప్రమాదం జరిగితే ఆయా కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురవుతాయని జిల్లాలో అన్ని నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని, వాగులు, ఒర్రెలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయని స్నానం చేయడానికి, చాపలు పట్టడానికి చెరువులు మరియు వాగుల వద్దకు వెళ్లరాదని అన్నారు. ఏ మాత్రం చిన్న వర్షం కురిసిన లో లెవెల్ కల్వర్టులు బ్రిడ్జిలపై నుండి వర్షం నీరు ప్రవహిస్తుంది కాబట్టి వర్షం పడిన సమయంలో ప్రజలు ప్రయాణాలు చేయరాదని అధికారుల సూచనలు పాటించాలని అన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలు ప్రమాదకరమైన నీటి వనరులు ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల విద్యాసంస్థలలో శుభ్రమైన పౌష్టికాహారం అందేలా చూడాలని, గ్రామాలు, పట్టణాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్గా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రమాదానికి గురికాకుండా ఉరుములు పడే సమయంలో ఇండ్లలోనే ఉండాలని, ఎత్తయిన టవర్లు, విద్యుత్ స్తంభాలు, చెట్ల కిందికి వెళ్లరాదని, పొలాలకు, నీటి వనరుల వద్దకు వెళ్లారాదని, ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండాలని, బహిరంగ ప్రదేశంలో ఉంటే తక్కువ ఎత్తులో నేలపై వంగి కూర్చొని చెవులను మూసుకోవాలని సూచించారు.

# ట్రాన్స్ జెండర్లకు బతుకమ్మ, దసరా కానుక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణంలోని బతుకమ్మ, దసరా పండగ సందర్భంగా ట్రాన్స్ జెండర్ల కు టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చీరెలు అందించారు. కామారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో 20మంది ట్రాన్స్ జెండర్లకు దసరా పండగ సందర్భంగా చీరెలను అంది ంచారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పంపరి లతా శ్రీనివాస్,, జూలూరి సుధాకర్,,చాట్ల వంశీ,,తాటి లావణ్య, ప్రసాద్, మామిడ్ల రమేష్, ,రంగా రమేష్ గౌడ్,,బల్ల శ్రీనివాస్,,కిరణ్,, నిరంజన్, యూత్ సభ్యులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి పాఠశాలల ఆటల పోటీలు



**మేడిపల్లి,సెప్టెంబర్19( జనంసాక్షి):** మేడిపల్లి మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ మండల స్థాయి పాఠశాలల ఆటల పోటీలు నిర్వహించారు స్థానిక గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహించినటువంటి పోటీలలో మండలంలో ఉన్నటువంటి అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు అథ్లెటిక్ పోటీలలో మేడిపల్లి వల్లంపల్లి కల్వకోట పోరుమల్ల అలాగే గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయికి సెలెక్ట్ అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై శ్రీధర్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మీనారాయణ హాజరై గెలుపొందిన విద్యార్థులకు అభినందన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, ఏ జి ఎఫ్ కన్వీనర్ పుష్పలత, పిడి నిరంజన్ అన్ని పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వస్ట్ వారి శక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంకు అపురూప స్పందన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 సాక్షిస్వస్తి వారి శక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాం కు అపురూప స్పందన వస్తుందని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోహముజీబ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ జోహ కంటి వైద్యాధికారి డాక్టర్ కిషన్ రావు ఆధ్వర్యంలో స్వస్ట్ వారి శక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంకు అపురూప స్పందన వస్తుందని దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ జోహాముజీబ్ తెలిపారు.ఈనెల 17 తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు షుగర్ , బిపి, గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు, కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే ఈ రోజు కంటి వైద్య డాక్టర్ కిషన్ రావు ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వ్యాధిగస్తుల కొరకు టీబి, మలేరియా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్స్ నవనిత, సుమలత, ఫార్మసీ ఆఫీసర్స్ సంధ్య, దీప్తి ఏఎన్ఎమ్స్ విమల, ఆసియా, ఆశా వర్కర్స్ పావని, మల్లేశ్వరి, లక్ష్మి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌కు

## వినతిపత్రం అందించిన బీఆర్ఎస్ నాయకులు

**బోధన్, సెప్టెంబర్ 19 ( జనంసాక్షి ) :** గత ప్రభుత్వం పేదప్రజల సొంత స్థలం కల నెరవేరాలనే సంకల్పంతో ప్రభుత్వం జీవో 58, 59 తీసుకురావడం జరిగిందని, అలాగే చాలా మంది పేద ప్రజలు దరఖాస్తులు చేయడంతో పాటు తమ దగ్గర ఉన్న దస్తవేజులు అన్ని బోధన్ అధికారాలకు ఇవ్వడం జరిగిందని అయితే బోధన్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు మరియు షెడ్లు వేసికొని గత 20,30 సంవత్సరాలుగా నివాసం ఉంట్టున్న పేద కుటుంబాలకు మానవతా దృక్పథంతో వారికి పట్టాలు ఇప్పించాలని కోరుతూ శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతిపత్రం అందించారు. జర్నలిస్టులకు కూడా గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని కాని పట్టాలు ఇవ్వడంలో జాప్యం జరగడం వల్ల వారికి స్థల పట్టాలు ఇవ్వలేదన్నారు. వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, కొంతమంది ప్రెస్ వారికి కూడా ఇంటి స్థలాలు దొరకలేదు వారికి కూడా ఇవ్వాలన్నారు. బోధన్ పట్టణంకు ప్రత్యేకంగా ఉన్న 194 జీవోలో కూడా పట్టణంలోని గోసంగి బస్తీ, రాకాసిపేట్, గాంధీనగర్, ఆచన్ పల్లి, ఆటోనగర్ ఇతర వార్డులో ప్రజలకు రిజిస్ట్రేషన్ లు కూడా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు పెరక రామకృష్ణ,, నాగుల రవిశంకర్ గౌడ్, షేక్ మహమ్మద్, కొండం సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో సామాన్యులకు అందుబాటులోకి రానున్న నిత్యవసర సరుకుల ధరలు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 19 (జనం సాక్షి):**దేశంలోని పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు గుడ్‌న్యూస్. చిన్నచిన్న ఉద్యోగాలు, పనులు చేసుకుంటూ నెలవారీ ఖర్చులు భారం అవుతున్నాయని భావించే వారికి ఇకనుంచి కాస్త ఉపశమనం లభించనుంది. జీఎస్టీ తగ్గింపు ప్రయోజ నాన్ని వినియోగ దారులకు బదలాయిస్తూ ఎఫ్ఎంసీజీ కంపెనీలు తమ ఉత్పత్తుల పై కొత్త రేట్లను తగ్గించాయి. దీంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఉపయో గించే పలు రకాల వస్తువుల చౌక ధరలకు అందుబాటు లోకి రానున్నాయి.కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా శ్లాబుల్లో మార్పులు చేసింది. కేవలం 5శాతం, 18శాతం శ్లాబులు మాత్రమే ఉంటాయి. దీంతో జీఎస్టీ రేట్ల కోతకు అనుగుణంగా ఈనెల 22 నుంచి తమ ఉత్పత్తుల ధరలు తగ్గిస్తున్నట్లు ఎఫ్ఎంసీజీ దిగ్గజ సంస్థలు ప్రకటించాయి. వీటిలో షాంపూలు, సబ్బులు, టూట్ పేస్టులు, టూత్ బ్రష్ లు, రేజర్లు, బేబీ డైపర్లు తదితర ఉత్పత్తులకు సంబంధించి రేట్లు భారీగా తగ్గనున్నాయి.జీఎస్టీ రేట్లు సవరించిన నేపథ్యంలో ప్రముఖ ఎఫ్ఎంసీజీ బ్రాండ్ హిందుస్థాన్ యూనిలీవర్ తమ ఉత్పత్తుల ధరలను తగ్గించింది. డోవ్ షాంపూ (340మి.లీ.) ధర రూ.490 నుంచి రూ.435కు తగ్గనుంది.డోవ్ సబ్బు (75గ్రా) ధర రూ.45 నుంచి రూ.40కి తగ్గనుంది. క్లినిక్ ప్లస్ షాంపూ (355 మి.లీ.) ధర రూ.393 నుంచి రూ.340కి తగ్గనుంది. సన్‌సిల్క్ షాంపూ (350 ఎంఎల్) ధర రూ.430 నుంచి రూ.370కి తగ్గనుంది. లైఫ్‌బాయ్ సబ్బులు (నాలుగు సబ్బులు, 75 గ్రా) ధర రూ.68 నుంచి రూ.60కి తగ్గనుంది. లక్స్ గ్లో (నాలుగు 75గ్రా) ధర రూ.96 నుంచి రూ.85కు తగ్గనుంది. క్లోజ్‌అప్ టూత్‌పేస్ట్ ధర రూ.145 నుంచి రూ.129కు తగ్గనుంది. హార్లిక్స్ చాకొలేట్ (200 గ్రా) ధర రూ.130 నుంచి రూ.110కి తగ్గనుంది. బూస్ట్ (200గ్రా) ధర రూ.124 నుంచి రూ.110కి తగ్గనుంది. కిస్సాన్ కెచప్ (850గ్రా) ధర రూ.100 నుంచి రూ.93కు తగ్గనుంది. కిసాన్ జామ్ (200గ్రా) ధర రూ.90 నుంచి రూ.80కి తగ్గనుంది. బ్రూ కాఫీ (75గ్రా) ధర రూ.300 నుంచి రూ.270కి తగ్గనుంది.ప్రోక్టర్ అండ్ గ్యాంబుల్ ఉత్పత్తుల. విక్స్‌యాక్షన్ 500 అడ్వాన్స్, ఇన్‌హేలర్ ధర రూ.69 నుంచి రూ.64కు తగ్గనుంది. హెడ్ అండ్ షోల్డర్స్ కూల్ మెంథాల్ (300 మి.లీ.) ధర రూ.360 నుంచి రూ.320కి తగ్గనుంది. హెడ్ అండ్ షోల్డర్స్ స్మూత్ అండ్ సిల్కీ (72 మి.లీ.) ధరను రూ.89 నుంచి రూ.79కి తగ్గనుంది.ప్యాంటీన్ షాంపూ (340 ఎంఎల్) ధరను రూ.410 నుంచి రూ.355కు తగ్గనుంది.గిల్లెట్ షేవింగ్ క్రీమ్ (30 గ్రా) ధరను రూ.45 నుంచి రూ.40కి తగ్గనుంది. షేవింగ్ బ్రష్ ధర రూ.85 నుంచి రూ.75కు తగ్గనుంది. ఓల్డ్‌స్పైస్ షేవింగ్ లోషన్ (150 మి.లీ.) ధర రూ.320 నుంచి రూ.284కు తగ్గనుంది. ఓరల్ బి టూత్‌బ్రష్ ధర రూ.35 నుంచి రూ.30కు తగ్గనుంది. ముస్తాబాద్ మండలంలోని సామాన్య ప్రజలను ఆసరా చేసుకొని అందినంత దండుకుంటున్న సూపర్ మార్కెట్లు, జనరల్ స్టోర్, కిరాణా షాపులు , సంబంధించిన అధికారులు ఇటువైపు రావడం లేదు కన్నితి చూడడం లేదు, తనిఖీలు మాత్రం కరువైందని మండల ప్రజలు అంటున్నాను

# పోలీస్ సిబ్బంది నిబద్ధత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనం సాక్షి) : ఇటీవల జిల్లాలో వచ్చిన వరదల సమయంలో ప్రతి పోలీస్ అధికారి చేసిన విధులను ప్రత్యేకంగా అభినధించినారు.ఉత్తమ పనితీరుకు రివార్డులు తప్పిదాలకు శాఖ పరమైన చర్యలు తప్పవు.జిల్లాలోని హెూంగార్డులకు రైన్ కోట్స్ మరియు వులెన్ జెర్సీలు అందజేసిన ఎస్పి సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, సూచించారు.కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండులో జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, సాయుధ రిజర్వు పోలీస్ సిబ్బంది మరియు హెూంగార్డ్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో వచ్చిన వరదల సమయంలో ప్రతి పోలీస్ అధికారి చేసిన కృషిని గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా అభినందించినట్లు తెలిపారు. ప్రతి పోలీసు సిబ్బంది పనితీరు పైనే పోలీస్ శాఖ ప్రతిష్ట ఆధారపడుతుందని గుర్తు చేశారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి వెంటనే రివార్డులు అందజేయబడతాయని, అలాగే తప్పులు జరిగితే తగిన శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విధులకు ఎట్టి పరిస్థితుల్లోనూ గైర్హాజరు కాకూడదని, అవసరమైతే సరైన కారణంతో మాత్రమే లీవ్ తీసుకోవాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విధుల్లో గాని వ్యక్తిగత జీవితంలో గాని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేయవచ్చునని తెలిపారు. మంచి నిబద్ధతతో విధులు నిర్వర్తించి, కామారెడ్డి జిల్లాలో పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని హెూంగార్డులకు రైన్ కోట్స్ మరియు వులెన్ జెర్సీలు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర చేతుల మీదుగా పంపిణీ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, యెల్లారెడ్డి డిఎస్పి ఎస్. శ్రీనివాస్, బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, డిసిఆర్‌బి సిఐ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మా భూ సమస్యలను పరిష్కరించండి మాతు సంఘం గ్రామ దళితుల ఆవేదన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనం సాక్షి)**మా యొక్క ప్రభుత్వ భూమి సమస్యలు పరిష్కరించాలని మాతుమసంఘం దళితులు శుక్రవారం జెసి విక్టర్ ని వేడుకున్నారు. గత మూడు రోజుల నుంచి సర్వేలు చేస్తున్న మేము సాగు చేస్తున్నటువంటి భూమిని సర్వే చేయకుండా అక్కడ ఉన్న భూస్వాములు అడ్డుకుంటున్నారు .వారికి తాసిల్దారు సర్వేలు వత్తాసు పలుకుతున్నారని 175 సర్వే నెంబర్లు ఉన్నటువంటి వాళ్లను కూడా 119 సర్వే నంబర్లు సర్వే చేయడం సరైనది కాదని అన్నారు దళితులంతా 119 లోనే సాగు చేసుకుంటుండగా అక్కడున్న పెత్తందారులు ఆ భూములనుంచి వెళ్ళగొట్టే ప్రయత్నం జరుగుతా ఉంది కావున మేము సాగు చేసుకున్నటువంటి భూమిని సర్వే చేసి మాకు పట్టా చేసి ఇవ్వాలని కలెక్టర్ ని వేడుకోవడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ మీ సమస్యను తప్పకుండా పరిష్కారం చేస్తానని వెంటనే ఆర్డిఓ గారికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది మా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో దళితులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మోతి రామ్ నాయక్ తో పాటు రామెల్ల రాములు, దేవి సింగ్ లు, పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సీఎండీగా బలరామ్‌కు అవార్డు



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ, గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది.దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీఎండీగా గుర్తిస్తూ ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారు గురువారం సాయంత్రం బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఈ అవార్డును ఆయన స్వీకరించారు.కార్యక్రమంలో ముఖ్యఅతి థులుగా ఈస్టర్న్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ (కోల్‌కత్తా) ఛైర్మన్, డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.పి.బెనర్జీ, అడ్వాంటెజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట్ దియోరా తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సంస్థ ఆర్థిక వ్యవహారాలలో ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ ప్రక్రియ చేపట్టి సంస్థకు బలమైన ఆర్థిక పునాది వేశారు.ముఖ్యంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారు.వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించడం కోసం రెండు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని అధ్యయనం జరుపుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కూడా దక్కించుకోవడం విశేషం.రాజస్థాన్‌లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమీప గ్రామాల్లో సామాజిక బాధ్యత కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేయడాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు.అదే సమయంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.సంస్థ వ్యాపార విస్తరణలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేలకుపైగా మొక్కలు నాటడాన్ని కొనియాడారు.గత ఏడాది కాలంగా చేపట్టిన విస్తృత అభివృద్ధి, సంక్షేమ, సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.తనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ హర్షం వ్యక్తం చేస్తూ..ఇది సింగరేణి కార్మికులు, అధికారుల సమష్టి కృషికి దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడానికి ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.



## ఎన్టీపీసీ రామగుండంకు ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్లాంట్ అవార్డు-2025

**గోదావరిఖని, జనంసాక్షి :**హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్టీపీసీ రామగుండంకు ప్రతిష్టాత్మక సీఎల్ఎల్ ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్లాంట్ అవార్డు-2025ను ప్రదానం చేసింది.ఇంధన సామర్థ్యం, పర్యావరణ నిర్వహణ,కార్యాచరణ, విశ్వసనీయత రంగాలలో దాని స్థిరమైన నాయకత్వాన్ని పునరుద్ఘాటిస్తూ ఎన్టీపీసీ రామగుండం ఈ అవార్డును గెలుచుకోవడం ఈ గుర్తింపు ఐదవసారి.ఈ అవార్డును ఎన్టీపీసీ రామగుండం తరఫున ఎం.వంశీకృష్ణ, జి.సతీష్, సచిన్ బైవార్ అందుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాజెక్ట్ హెడ్ (హెచ్ఓపీ) బృందం వారి ప్రశంసనీయమైన ప్రయత్నాలకు అభినందనలు తెలిపారు.వినూత్న, స్థిరమైన పద్ధతులను అవలంబించడంలో ప్లాంట్ నిరంతర నిబద్ధతను నొక్కి చెప్పారు.ఎన్టీపీసీ రామగుండం ఇంధన సామర్థ్యంలో ప్రమాణాలను నెలకొల్పుతూనే ఉంటుందని,పచ్చని భవిష్యత్తుకు గణనీయంగా దోహదపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కార్మికులకు అనేక హక్కులు సాధించాం

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదు
## లాభాల వాటాను ఎగ్గొంటేందుకు కాంగ్రెస్ కుట్ర
## టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి కార్మికులకు 35శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ఈ ధర్నా ముట్టడిని ఉద్దేశించి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హాయంలో సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించి ఇచ్చినా..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికులకు అన్యాయం చేశారని, అనేక సమస్యలతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకాక కార్మికులందరూ ఆందోళనలో ఉన్నారన్నారు.2023-24 సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాల్లో 33శాతం ఇవ్వకుండా కేవలం 16శాతం మాత్రమే ఇచ్చి అభివృద్ధి పేరిట రూ.2289 కోట్లు పక్కన పెట్టారని, ఇప్పటివరకు వాటి ఖర్చు వివరాలు తెలుపలేదన్నారు.ఈ సంవత్సరం కూడా అంతకన్నా ఎక్కువ లాభాలు వచ్చాయని, వాటి నుంచి 35శాతం కార్మికులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో అడగకుండానే అనేక హక్కులు ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు అన్యాయం తలపెట్టే చర్యలకే పాల్పడుతున్నదన్నారు.కార్మికులకు ఇవ్వవలసిన హక్కులను ఇవ్వకుండా..ఉన్న హక్కులను సైతం పోగొట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఈశ్వర్ పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల ఓట్లు దండుకోవడానికి అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో అవేమీ అమలు చేయకుండా, ఉన్న హక్కులను తీసే చర్యలకు పాల్పడుతున్నదని, దానిలో భాగంగానే 2024-25 సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటాను పంచడంలో విపరీతమైన జాప్యాన్ని చేస్తూ మొత్తంగానే లాభాల వాటాను ఎగ్గొట్టెందుకు కుట్ర పన్నుతున్నదన్నారు.సింగరేణి సంస్థ చాలా నష్టాల్లో ఉందనిటీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శులు కాపు కృష్ణ, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పర్లపల్లి రవి, కూసన వీరభద్రం, మంగీలాల్, అన్వేష్, బండి రమేష్, నాగలి సాంబయ్య, బడితెల సమ్మయ్య, గడప రాజయ్య, నాగేల్లి వెంకటేశ్వర్లు, మేడిపల్లి వాసర్ల జోసెఫ్, ఉప్పులేటి పర్వతాలు, 11 ఏరియాల నుంచి వచ్చిన టీబీజీకేస్ శ్రేణులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెస్ పోటీలు ప్రారంభం




**జగిత్యాల బ్యూరో సెప్టెంబర్19 ( జనం సాక్షి)** జగిత్యాల పట్టణంలోని అకడమిక్ హైట్ స్కూల్లో జిల్లా స్థాయి పాఠశాలల అండర్ 14 మరియు అండర్ 17బాల బాలికల చెస్ టోర్నమెంట్ కం సెలెక్షన్స్ ప్రారంభం చేసినట్లు జిల్లా విద్యాధికారి %ఎ%. రాము గారు తెలిపారు. జిల్లా క్రీడా కార్యదర్శి చక్రధర్ రావు మాట్లాడుతూ ఈ పోటీల్లో 380మంది బాల బాలికలు పాల్గొనడంతో పాటు ఇందులో గెలుపొందిన క్రీడాకారులు ఉమ్మడి జిల్లా చెస్ పోటీల్లో పాల్గంటారని తెలిపారు. ఈ పోటీల నిర్వహణకు అతిత్యమిచ్చిన అకడమిక్ పాఠశాల కరస్పాండెంట్ నవీన్ రెడ్డి గారు మాట్లాడుతూ మా పాఠశాలలో జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని మళ్ళీ ఏ క్రీడలు నిర్వహించిన నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ జీవన్ రెడ్డి జీవన్జిల్లా పేట అధ్యక్షులు విశ్వప్రసాద్,చెస్ కన్వీనర్ అంజయ్య, పిడి లు శ్రీనివాస్,నాయక్,కృష్ణప్రసాద్, రాజమల్లయ్య, కోటేశ్వరరావు, వెంకట్‌లక్ష్మీ ,జమున,భాస్కర్,రవి,నవీన్,అరుణ్,విజయ,దయాకర్, గంగా సాగర్ లు పాల్గొన్నారు..

## పంట పొలాలను పరిశీలించిన రుద్రూర్ శాస్త్రవేత్తల బృందం




**బోధన్, సెప్టెంబర్ 19 ( జనంసాక్షి ) :** సాలూర మం డలంలోని ఫతేపూర్, మం దర్న గ్రామా లలో క్వాలిటీ సీడ్ విలేజ్ ప్రోగ్రామ్ లో భాగంగా శుక్రవారం రుద్రూ ర్ శాస్త్రవేత్తల బృందం పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఆర్1200 వరి పంటను అలాగే మరియు పెసరపప్పు ఎంజిజి- 347 రక%శీ% పెసరపప్పు పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడిన శాస్త్రవేత్తలు రమ్యా రాథోడ్, రమేశ్, రీసెర్చ్ అసోసియేట్ చంద్ర ˇకళ పంటల పెరుగుదల, వ్యాధుల నియంత్రణ, అధిక దిగుబడులు సాధనపై సూచనలు ఇచ్చారు. రైతులు నాణ్యమైన విత్తనాల వినియోగంతో లాభాలు పొందవచ్చని వివరించారు. వారి వెంట సాలూర మండల వ్యవసాయశాఖ అధికారిని శ్వేత, ఏఈవోలు సుజాత, అపర్ణ, రైతులు ఉన్నారు.

## సిరిసేడులో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**జమ్మికుంట, సెప్టెంబర్ 19 (జనం సాక్షి(:**ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో జనరల్ ఫిజీషియన్ చే స్వస్థనారి స్వశక్తి పరివార్ మెడికల్ క్యాంపు మండల పి హెచ్ సి ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ షుగర్ రక్తహీనత వంటి టెస్టులు చేసి మందులు అందించారు. ప్రైవేట్ లో బీపీ షుగర్ మందులు వాడుతున్న వారికి గవర్నమెంట్ లో ఇవ్వడం జరిగిందన్నారు.ప్రతి మహిళ తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,రక్తహీనత డెంగ్యూ మలేరియా వంటి టెస్టులకు పూర్తిస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇల్లందకుంటలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ హిమజ, వైద్య సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## ఇందూరు ప్రైమరీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



**బోధన్, సెప్టెంబర్ 19 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం రాకాసిపేట్ లోని ఇందూరు ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ పావులూరి సుధారాణి ఆధ్వర్యంలో బతుకమ్మలను వివిధ రంగులతో అలంకరించి పండుగ ప్రాముఖ్యతను చాటారు. చిన్నారులు బతుకమ్మల చుట్టూ ఆడుతూ సంబరాలను జరుపుకున్నారు. ఇందూరు మోడల్ పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్, విద్యావికాస్ కళాశాల డైరెక్టర్ శ్రీనివాసరావు, ట్రస్మా బోధన్ పట్టణ అధ్యక్షులు హరికృష్ణలు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీడీఓ.ఎంపీఓ

**జనంసాక్షి:సెప్టెంబర్ 19గంగాధం** మండలం:మండలంలోని ఆయా గ్రామాలలో ఇంటి పన్ను నల్లా బిల్లులు వసూలు మరియు పారిశుధ్య పనులను శుక్రవారం ఎంపీడీఓ ధమ్మని రాము. ఎంపిఓ గౌరి రమేష్ లు పరిశీలించి పలు సూచనలు చేశారు .కురిక్యాల .మధురా నగర్. ఇస్లాంపూర్.గోపాల్ రావుపల్లి.గ్రామాలలో సానిటేషన్ మరియు పిఎంఎవైజి ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించి వివిధ అభివృద్ధి పథకాలు ప్రారంభించారు.వారి వెంట ఆర్డబ్లూ ఎస్ఏ ఈజ్ఞానేశ్వరి.పంచాయతీకార్యదర్శిలు శాశ్వత.సంతోష్.అనిల్ కుమార్.తదితరులు ఉన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రిలీఫ్ సీట్ల అందజేత



**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 19 జనం సాక్షి**...మండల కేంద్రంలోని తాసిల్ కార్యాలయంలో శుక్రవారంఅకాల వర్షాల వల్ల నిరాశకులైనవారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సహాయార్థం 35 రిలీఫ్ కిట్లను అందజేయడం జరిగిందని మండల చైర్మన్ జప్తి జాన్కంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఎం.రాజన్న,జిల్లా వైస్ చైర్మన్ ఏ.నాగరాజు గౌడ్,సెక్రటరీ రఘుకుమార్,కరస్పాండెంట్ పివి నరసింహం,డివిజన్ చైర్మన్ రవీందర్ గౌడ్లు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగిందని మండల చైర్మన్ జప్తి జాన్కంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దేశ బోయిన సాయిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ ఈసీ మెంబర్ దుండిగల్ నర్సింలు,ఎక్స్ ఎంపీపీ దివిటి రాజదాస్, తాసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మాల్తుమ్మెద విత్తన క్షేత్రంలో వేలం పాట



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 19 జనం సాక్షి**...మండలంలోని మాల్తుమ్మెద విత్తన క్షేత్రంలో వేలం నిర్వహించడం జరిగిందని ఏడిఏ ఇంద్రసేవ్ తెలిపారు. విత్తన క్షేత్రంలో సుమారు 500 క్వింటాళ్ల కేఎన్ఎమ్ 1638 రకముగల ధాన్యం నిల్వ ఉండగా శుక్రవారం వాటిని వేలంపాట వేయడం జరిగిందని ఏడిఏ ఇంద్రసేవ్ తెలిపారు. ఈ యొక్క వేలంపాటలో ఏడు మంది సభ్యులు పాల్గొన్నారనీ అందులో మండలంలోని పోచారం గ్రామానికి చెందిన కైలాస్ గౌడ్ క్వింటాల్కు 1590 రూపాయల చొప్పున కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ యొక్క వేలంపాటలో కామారెడ్డి డిఏఓ మోహన్ రెడ్డి,ఏఎంసీ సెక్రటరీ శ్రీనివాస్,తెలంగాణ సీడ్స్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ తాజుద్దీన్‌బాబా ఆశ్రమంలో ప్రత్యేత పూజాలు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మక్కాన్ సతీమణి మనాలి



**గోదావరిఖని, జనంసాక్షి** :స్థానిక సప్తగిరికాలనీలోని హజరత్ తాజుద్దీన్‌బాబా ఆశ్రమ సేవా ట్రస్ట్ ఆశ్రమ వ్యవస్థాపకులు రెడ్డి బాబా ఆధ్వర్యంలో తాజుద్దీన్‌బాబా నెలవారి పవిత్ర చబ్బీస్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సతీమణి మనాలితాకూర్ హాజరయ్యారు. బాబాకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఉదయం 11:15 గంటలకు పర్ఛమ్ ఫాతిహా..బాబాకు చాదర్ సమర్పించారు. అనంతరం సలాం ఫాతిహా కార్యక్రమాన్ని చేపట్టారు. మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టనున్నారు. భక్తులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వాదములు తీసుకొని అన్నప్రసాదములు స్వీకరించారు.

## హిందీ దివస్ గీతంను ఆవిష్కరించిన డిఇఓ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనంసాక్షి)** : హిందీ ఉపాధ్యాయులు గఫూర్ శిక్షక్ రచించి రూపొందించిన హిందీ గీతం పాట సిడిని జిల్లా విద్యా శాఖాధికారి రాజు తన కార్యాలయం లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ పాట లో హిందీ భాష ప్రాముఖ్యతను తెలియజేసే ల ఈ పాటను రూపొందించినట్టు గఫూర్ శిక్షక్ అన్నారు. సింగర్ సుధ ఈ పాటను చక్కగా పాడగా ప్రసిద్ధ సంగీత దర్శకులు అష్ట గంగాధర్ సంగీతాన్ని అందించారని హిందీ భాషా ప్రేమికులు ఈ పాటను ఆదరించాలన్నారు గఫూర్ శిక్షక్ సాంగ్స్ లో ఈ పాటను చూడ వచ్చు అని అన్నారు. హిందీ భాష నే కాకుండా తెలుగు భాషల్లో కూడా మంచి రచనలు చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో సైన్స్ అధికారి సిద్ధరాములు హిందీ ఉపాధ్యాయులు ఆది నారాయణ సురేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్-డే



**రామగుండం, జనంసాక్షి** :రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ దినోత్సవం కార్యక్రమం జరిగింది. ద్వితీయ సంవత్సరం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన,సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదకరంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అయోధ్యసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ రమాదేవి అతిథులుగా పాల్గొన్నారు. రామగుండం కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ మాట్లాడుతూ నేటి విద్యార్థులైన మీరే రేపటి భావిభరత పౌరులని సందేశిస్తూ వ్యసనాలకు బానిస కాకుండా కష్టపడి చదువుకొని మంచి హోదాని సంపాదించి కుటుంబానికి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ప్రతి వ్యక్తిలో గొప్ప శక్తి, నైపుణ్యత ఉందని దాన్ని సద్వినియోగం చేసుకుంటే జీవితం ఆనందకరమౌతుందని పేర్కొన్నారు. అలాగే కళాశాలలో విద్యార్థుల అభ్యున్నతి కొరకు టెలీమానస్, యాంటీ డ్రగ్ ప్రోగ్రాం, హెల్త్ క్యాంపు, షీ టీం కార్యక్రమం, హెల్ప్ ప్రోగ్రాం, వేకప్ కాల్స్, పేరెంట్స్ మీటింగ్స్, లాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి భోజనాలు ఏర్పాటు చేసిన అయోధ్య సింగ్‌కి ధన్యవాదములు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ రమాదేవి మాట్లాడుతూ మన పేరు పది మంది గొప్పగా చెప్పుకొనే విధంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమలో కళాశాల అధ్యాపకులు డా.రామకృష్ణ, మార్కండేయ, రాజాకుమార్, రాకేష్, తిరుపతి, సరళ, మొగిలయ్య, మురళీ మోహన్, శ్రావణి, శ్రీనివాస్, ఉమ, శ్వేత, విజయ్,స్వరూపరాణి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందనున్న జీఎంకు సన్మానం



**గోదావరిఖని, జనంసాక్షి** :జీఎం సీసీఓ (కార్పోరేట్) కొత్తగూడెం డి.వి.సుబ్రహ్మణ్యం ఈ నెల చివరన పదవివిరమణ పొందుతున్న సందర్భంగా రామగుండం ఏరియా -1 జీఎం కార్యాలయంలో జీఎం లలిత్‌కుమార్, క్వాలిటి డిపార్ట్‌మెంట్ వారు ఆయనను పూలమాలలు ..శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేసి..పనులను కొనియాడారు. జిఎం మాట్లాడుతూ డి.వి.సుబ్రహ్మణ్యం సింగరేణిలోనే కీలకమైన సిసిఒ (కోల్ కంట్రోల్ ఆర్గనైజేషన్)లో ఓ.ఎస్.డిగా ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకొని కంపెనీకి లాభాలు చేకుర్చారని, క్వాలిటీ పట్ల వారు తీసుకున్న జాగ్రత్తలను,క్వాలిటీ మెరుగుపరచుటలలో ప్రత్యేక శ్రద్ధ వహించి కంపెనీకి లాభాలు తీసుకొచ్చారని కొనియాడారు. సింగరేణి లోని గనులకు గ్రేడులను కేటాయించటంలో కీలకమైన భాద్యతలు చేపట్టారని తెలిపారు. కంపెనీకి లాభాలు సమకురెందుకు కోల్ గ్రేడ్ వారు అహర్నిశలు కష్టపడి వారి విధులను ఎంతో నిబద్ధతతో చేపట్టారని, వారిని ఆదర్శంగా తీసుకొని అందరం కంపెని కోసం కష్టపడి పనిచేసి తమ యొక్క భాధ్యతని సక్రమంగా నిర్వహించాలని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి,ఎస్.ఓ.ఎం.(క్వాలిటి) బి.బ్రహ్మాజీరావు, సుబాష్, కృష్ణప్రసాద్ ఇతర అధికారులు హరిసింగ్ సైంటిఫిక్ ఆఫీస్, ఎ.శ్రీధర్, సీనియర్ కెమిస్ట్, నర్సింహారెడ్డి రసాయన శాస్త్రవేత్త, రాజేందర్ రసాయన శాస్త్రవేత్త,తిరుపతి, శ్రావణ్, రవి, రాజేష్, కృష్ణ మోహన్, ఇజ్జగిరి రాజు, బి.విమల, మల్లికార్జున్, శ్రీనివాస్, పి.రవి, రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం



## అందుకే ఆందోళనలకు పిలుపు నిచ్చాం ఏఐటియుసి నాయకులు

**గోదావరిఖని, జనంసాక్షి** : సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించడం లో రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం వైఫల్యం చెందినందునే ఏఐటియుసి సింగరేణి వ్యాప్తంగా సెప్టెంబర్ 19న అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద ఆందోళనలకు పిలుపు నివ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి ఆర్జీవన్ ఏరియాలోని జిడికె 2వ ఇంక్లైన్, 2ఏ ఇంక్లైన్‌లలో జరిగిన గేట్ మీటింగ్‌లలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసిగా గెలిచిన తరువాత కార్మికుల పెండింగ్ సమస్యలపై యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లపై సర్క్యులర్‌లు జారీ చేయలేదని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ఇంత వరకు ప్రకటించి 35 శాతం లాభాల్లో వాటా చెల్లించాలని డిమాండ్ చేసినప్పటికినీ నిర్లక్ష్యం చేయడం వల్లనే..సెప్టెంబర్ 12న హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ లో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించామని వారు పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటియుసి కృషి చేస్తా ఉంటే కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికుల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని వారు ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం మొండివైఖరి, కాలయాపన చేయడం వల్లనే ఏఐటియుసి సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. కార్మిక సమస్యలపై ఏఐటియుసి వెనుకడుగు వేయదని, పరిష్కారం అయ్యే వరకు పోరాటాలు చేస్తుందని వారు పేర్కొన్నారు. కనుక కార్మిక వర్గం ఏఐటియుసి ఇచ్చే ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం మెడలు వంచి హక్కులు సాధించుకోవాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు రంగు శ్రీను, సయ్యద్ సోహేల్, ఎంఎ గౌస్, పి.రవి, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అజీం పాషా, పర్లపెల్లి రామస్వామి, ఎర్రగొల్ల చేరాలు, పొన్నం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఎ లను విడుదల చేసి పిఆర్సిని వెంటనే ప్రకటించాలి..



## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని టి.పి.టి.ఎఫ్ డిమాండ్..

**మేడిపల్లి, సెప్టెంబర్19 (జనంసాక్షి):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఫ్) సభ్యత నమోదు లో భాగంగా ఈరోజు మేడిపల్లి మండలంలోని పలు పాఠశాలలను సందర్శిస్తూ, సమస్యలను సేకరించడం జరిగింది.జగిత్యాల జిల్లా అధ్యక్షులు కొక్కుల రామచంద్రం మాట్లాడుతూ... ఇటీవల ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరగడం మంచి పరిణామంగా భావిస్తూ దానికి తగ్గట్టుగా మౌళిక వసతులు కల్పించాలని, అవసరమైన చోట విద్యార్థులు ఉపాధ్యాయ నిష్పత్తి కి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేస్తూ, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమోషన్లలో ఖాళీలు ఏర్పడిన పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్,, మండలబాధ్యులు గండి రాజయ్య,మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు,తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయులకు. 010 ద్వారా వేతనాలు చెల్లించాలి, కేజీబీవీ మరియు యూఆర్ఎస్ ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి కనీసం మూలవేతనం చెల్లించాలని,మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాల లను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు పెండింగ్ లో ఉన్న స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో పనిచేయుచున్న స్కావెంజర్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నారాయణ మండల కార్యవర్గ సభ్యులు సంతోషమరియు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వం పెద్దన్నలా వ్యవహరిస్తుండగా,రోటరీ,ఆపి లాంటి సంస్థలందిస్తున్న వైద్య శిబిరాలు ప్రజలకెంతో ఉపయోగకరం!**

**ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటేనే, సమాజం, కుటుంబం బాగుంటుందన్నారు. కాగా, 4 దశాబ్దాలుగా రోటరీ క్లబ్ సేవలు అందిస్తుందన్నారు. జగిత్యాల పట్టణంలో మొదటి పార్కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పోలియో నివారణలో రోటరీ క్లబ్ క్రియాశీలక పాత్ర వహించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఒమేగా హాస్పిటల్ వైద్యులు, కాన్సర్ వ్యాధి నిపుణులు డా.అమర్ నాథ్, డా. సుప్రీత్ రెడ్డి(ఎం.బి.బి.ఎస్), మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి అచ్యుత రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు చారి, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్,టివి సూర్యం,ఎంపీడీఓ చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ మనోహర్,తహసీల్దార్ నాగార్జున,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, రాయికల్ హాస్పిటల్ సూపరింటెంట్ డా. శశికాంత్ రెడ్డి, డా. ఒడ్నాల రజిత,డా.రంగనాథ్, కోల శ్రీనివాస్ ,రవీందర్ రావు, మాజీ ఏఎంసి చైర్మెన్ గన్నె రాజిరెడ్డి,నాయకులు,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థాయిలో నిలపాలి : జిల్లా కలెక్టర్

సాంకేతికతకు తగ్గట్టుగా విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని అన్నారు. ప్రాథమిక స్థాయిలో పునాది బలంగా ఉంటేనే ఉన్నత విద్యలో రాణించగలుగుతారని అన్నారు. పిల్లలకు తరగతి గదిలో అభ్యసన సామగ్రి తప్పనిసరిగా వినియోగించి విద్యా పట్ల ఆకర్షితులను చేయాలని అన్నారు. విద్యార్థులు వినడం కంటే నమూనాలను ప్రత్యక్షంగా చూడడం ద్వారా అధికంగా నేర్చుకో గలుగుతారని అన్నారు. చక్కటి ప్రదర్శనలను చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందిస్తు పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్తలు వేణుగోపాల్,నాగవేందర్, రమణారావు, పరీక్షల కమీషనర్ బలరాం, డీసీఈబీ కార్యదర్శి లింగం,ఎంఈవో లు ఎల్లయ్య, ఆనందరావు, రాజులు, యూసఫ్, రామస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనారు.



# ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో నిర్లక్ష్యమేలా..?

**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మంథనిఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎన్నికై 22 నెలలు గడుస్తున్నా నియోజకవర్గంలో 22 నెలల్లో 22 ఇందిరమ్మ ఇండ్లను మంథని ఎమ్మెల్యే కట్టియ్యలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 90 శాతానికి పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ, బీసీ, ఓసీల్లోని పేద వర్గాలకు శ్రీధర్ బాబు ఏనాడు న్యాయం చేయలేదని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరీ చేస్తే ఇక్కడ మాత్రం 1,400 పై చిలుకు మాత్రమే మంజూరీ చేశారని, పక్కనే ఉన్న పెద్దపల్లిలో పూర్తి స్థాయిలో మంజూరీ చేశారని, రామగుండం నియోజకవర్గంలో కార్పోరేషన్ మినహా అన్ని మండలాల్లో మంజూరీ చేశారన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో త్వరగా పూర్తి చేయాలని స్థానిక శాసనసభ్యులు సాయం చేస్తూ పూర్తి చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమకు తెలిసిందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు విలేజ్లను కలుపుకుని 1341ఇండ్లకు మంజూరీ పత్రాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. 22 నెలల్లో 22 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయని మంథని ఎమ్మెల్యే రాబోయే మూడేళ్లలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తమకు జవాబు చెప్పకపోయినా సమాజానికి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రోజు తమపై ఎలా దాడులు చేయాలే..?, పుట్ట మధును ఎలా నిలువరించి అంతం చేయాలనే ఆలోచన తప్ప చిత్తశుద్దితో పని చేసిన దాఖలాలు లేవన్నారు. తెలంగాణాలో దసరా పండుగకు ఒక ప్రత్యేకత ఉంటుందని ప్రతి శుభకార్యాలు మొదలు పెట్టే ఆనవాయితీ ఉంటుందని,ఈ క్రమంలో



మంథని ఎమ్మెల్యే చిత్తశుద్ధ ఉంటే ఈ దసరాకు ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేసి ఇండ్లకు ముగ్గు పోయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రజల పక్షాల ప్రతిపక్షంలో నడువాలని, మీరు పెట్టుకునే స్టేటస్లు గొప్పగా ప్రజాస్వామ్యానికి కళ్లు తెరిపించే విధంగా ఉండాలని హితవు పలికారు. ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా తన చివరి శ్వాస వరకు పోరాటం చేస్తూ.. మంథని నియోజక వర్గ ప్రజలకు అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజా పాలనలో.. ప్రజలకు చేసింది శూన్యం..!

## బిఆర్ఎస్ ఎన్నారై నాయకుడు కాటం సాగర్

**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి గడిచిన 22 నెలలలో మంథని నియోజకవర్గ అభివృద్ధి శూన్యం అని బిఆర్ఎస్ ఎన్నారై నాయకుడు కాటం సాగర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. పాలకుల ఆస్తులు పెరిగినయ్ తప్ప మంథని నియోజకవర్గం లో అభివృద్ధి ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. పోలీస్ మిత్రులకి విన్నపం శ్రీదర్ బాబు ఆదేశాలతో బిఆర్ఎస్ కార్యకర్తలని ఇబ్బంది పెడితే ఊరుకోం అని అన్నారు. భవిష్యత్ లో రాబోయేది బిఆర్ఎస్ పార్టీ.. మంథనిలో గెలిచేది బహుజన నాయకుడు పుట్ట మధు నే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు మరచి పోయి కాంగ్రెస్ నాయకులు.. బహుజన నాయకుడు పుట్ట మధు ఇంటి ముట్టడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ లో పుట్ట



మధు ఇంటి పైకి కాంగ్రెస్ దాడికి దిగితే.. బిఆర్ఎస్ కార్యకర్తలతో మంత్రి శ్రీధర్ బాబు ఇంటిని ముట్టడిస్తాం అని హెచ్చరించారు. చాతనైతే మంథని ని మరో సిద్దిపేట, సిరిసిల్లా లా అభివృద్ధి చేసి చూపించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆవిష్కరణ దొంగ చాటుగా అర్ధరాత్రి ఆవిష్కరణ చేసే అంత నీచ రాజకీయాలకు తెరలేపడం మానుకోవాలని హితవు పలికారు. పుట్ట మధు మీద ఆరోపణలే తప్ప ఏ ఒక్కటి ఇంత వరకు నిరూపించ లేదన్నారు. 900 కోట్లు అని అవినీతి ఆరోపణలు చేసి నిరూపించ లేదన్నారు. ?ఏ ఎన్నికలు వచ్చినా మంథని నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే రోజులలో పుట్ట మధు గెలుపు ని ఎవరూ ఆపలేరు అని బిఆర్ఎస్ ఎన్నారై నాయకుడు సాగర్ అన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ

**జగిత్యాల బ్యూరో సెప్టెంబర్19 ( జనంసాక్షి)**






ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల అధికారి సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ దూర దృష్యా మాధ్యమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసీల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్టుపెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్, శ్రీనివాస్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్ ఎస్పీలను కలిసిన
# మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

**బిచ్కుంద సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా, వరదల వల్ల దెబ్బతిన్న పంటలను అంచనావేసి పంట నష్టం అందించాలని, అదే విధంగా వరుసగా కురిసిన వర్షాల కారణంగా చాలా మంది ఇండ్లు దెబ్బ తిన్నాయని వారికి సహాయము అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రాను మర్యాద పూర్వకంగా కలిసి జుక్కల్ నియోజక వర్గంలోని పరిస్థితుల గురించి చర్చించారు.

# ఏడు మండలాల్లో 20 వేల ఎకరాల పంట నష్టం

## ఎకరాకి, లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలి

**సదాశివనగర్, సెప్టెంబర్ 19 (జనంసాక్షి)**
విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సదాశివనగర్ లో భారీ వర్షాలకు జరిగిన పంట నష్టానికి ప్రభుత్వం పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ అన్నారు. శుక్రవారం సదాశివ నగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పంట నష్టం వివరాలను వెల్లడించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో దాదాపు 20వేల ఎకరాల లో పంట నష్టం జరిగిందని తెలిపారు. అధికారులు మాత్రం తక్కువ ఎకరాల వరకు పంట నష్టం జరిగినట్లు చూపిస్తున్నారని దీంతో రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు . భారీ వర్షాలకు పంట నష్టమే కాకుండా పంటలకు అనుకూలంగా సిద్ధం చేసుకున్న భూములు కోతకు గురి కావడం పెద్ద మొత్తంలో బురద పేరుకుపోవడం వలన రైతు రైతు పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు ఎకరాకు ఒక లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు ఎదురైన ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని సూచించారు. పంట నష్టాన్ని పరిశీలించడానికి సీఎం రేవంత్ రెడ్డి పర్యటన చేసి 15 రోజులు కావస్తున్న రైతులకు ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం అందలేదని అన్నారు. భారీ





వర్షాలకు అనేకచోట్ల రోడ్లు చెరువులు, ధ్వంసం కాగా లింగంపేట్ మండలంలో వేల ఎకరాలకు సాగునీరు అందించే రెండు చెరువులు కొట్టుకుపోయి 23 రోజులు కావస్తున్న ఎలాంటి పనులు చేపట్టలేదు అన్నారు . కోతలకు గురైన కొట్టుకుపోయిన రోడ్లపై కేవలం మట్టితో తాత్కాలిక మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకుంటున్నారని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంట నష్ట పరిహారంతో పాటు వరద బాధితులను ఆదుకునే వరకు ప్రజల పక్షాన పోరాడుతామని మాజీ ఎమ్మెల్యే సురేందర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట సదాశివ నగర్ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి ,సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, గడిల భాస్కర్, బుచ్చన్న, గైని రమేష్, కుమార్, ఎడ్ల నర్సింలు, దొడ్ల రవి, పొన్న పెద్ద నరసయ్య, పథకం సతీష్, సురేష్, రాజులతోపాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహించిన
# మున్సిపల్ సిబ్బందికి మెమోలు జారీ చేయండి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** పారిశుద్ధ్య కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ సిబ్బందికి మెమోరీ జారీ చేయాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదే శించారు. శుక్రవారం కామారెడ్డి మున్సి పాలిటీలోని 15 వ వార్డులో గల వినాయక నగర్ లో అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు మొదలగు వాటిని అత్యవసరంగా పునరుద్ధరణకు ఎస్డిఆర్ఎఫ్ క్రింద మంజూరు ఇచ్చిన పనులను వెంటనే పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించి నారు. శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించని కారణంగా సీరియస్ గా



పరిగణించి వెంటనే సంబంధిత ఏరియా సానిటరీ జవాన్ మరియు ఇన్స్పెక్టర్లకు 24 గంటలలో సమాధానం తెలియ జేయుటకు షో కాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ని ఆదేశించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్,వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు..

## హైకోర్టు అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసు పై (సిబిఐ)అధికారులు పెద్దపల్లి కోర్టులో విచారణ చేపట్టారు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వామన్ రావు దంపతుల హత్య కేసు విచారణలో సిబిఐ వేగం పెంచింది. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కోర్టు కు సిబిఐ అధికారులు వచ్చి హత్య కేసుకు సంబంధించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. వామన్ రావు తండ్రి కిషన్ రావు సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఆ ఫిర్యాదు మేరకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాద దంపతుల హత్య కేసు విచారణను సిబిఐ కి అప్పగించిగా సిబిఐ అధికారులు గురువారం మొదటిసారిగా జిల్లాకు వచ్చిన సిబిఐ అధికారుల బృందం వామన్ రావు స్వగ్రామం గుంజపడుగులో, మంథని కోర్టులో, హత్య జరిగిన ప్రదేశం కల్వచర్లలో విచారణ చేపట్టగా రెండో రోజు పెద్దపల్లి కోర్టులో హత్యకేసుకు సంబంధించిన పలు విషయాలను తెలుసుకున్నారు.సిబిఐ అధికారుల వెంట గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తో పాటు పలువురున్నారు.






## రోడ్డుపై గుంతను పూడ్చిన మాజీ సర్పంచ్

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ నుండి పెంచికల్ పేట్ రహదారి సిద్దిపల్లె స్కూల్ వద్ద ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన రోడ్డు గుంతలను కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్, సిద్దిపల్లె మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్ పూడ్చి వేశారు. మాజీ సర్పంచ్ చేసిన పని పట్ల అటువైపు వెళ్లే ప్రయాణికులు, ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## న్యూ హరి జోన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ లో గల న్యూ హరి జోన్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ స్వప్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ముఖ్యఅతిథిగా హాజరైన శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ.ఉమేష్ కుమార్ - శారద ఉమేష్.**

**అల్ఫోర్స్ డిగ్రీ , పీజీ కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం, కల్చరల్ క్లబ్ సంయుక్తంగా బతుకమ్మ సంబరాలను శుభం గార్డెన్స్ లో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. యూ. ఉమేష్ కుమార్ వారి సతీమణి శారద ఉమేష్ ని ముఖ్య అతిథులుగా సాదరంగా ఆహ్వానించి, బతుకమ్మ సంబరాలను జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథి ప్రొ. యూ. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ... పువ్వులను పూజించే సాంస్కృతి తెలంగాణలోనే ఉందని దేశంలోని మట్టిని, నీళ్లను , గురువులను పూజించే పురాతనమైన సంస్కారం మనదని దానిని కాపాడుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. బతుకును గురించి, జీవన విధానాన్ని తెలియజేసే పండగే ఈ బతుకమ్మ పండగ అన్నారు. కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకమైన బతుకమ్మ పండగ విశిష్టతను యావత్ ప్రపంచానికి తెలంగాణ ప్రజలు చాటాలన్నారు. విద్యార్థినులలో మన పండగల గురించి అవగాహన కల్పించి వారిలో మన సంస్కృతి స్ఫూర్తిని నింపడం కోసం ఈ బతుకమ్మ సంబరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినామన్నారు. విద్యార్థినులు తమ సృజనాత్మకతతో రోబోతో బతుకమ్మని నడిపించి ఆశ్చర్యపరిచారు. ముగింపు సందర్భంలో పరస్పరం వాయినాలు ఇచ్చుకొని ఆత్మీయతను, అనురాగాలను పంచుకున్నారు. తరువాత కొత్తపల్లి గ్రామంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి సాగనంపారు. ఈ ఉత్సవాలకు శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్, శారద ఉమేష్ , కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్స్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.రజిత, జె. ఆంజనేయులు, సంతోష్ , రమేష్ , అధ్యాపక బృందం, కల్చరల్ క్లబ్ సభ్యురాళ్ళు , విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విశ్వశాంతి పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం!



**రాయికల్ సెప్టెంబర్ 19 ( జనం సాక్షి):** రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ...స్వచ్ఛతా హి సేవ" అనేది పరిశు భ్రత, పర్యావరణ బాధ్యత మరియు పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఒక జాతీయ ఉద్యమం, ఇది స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుంది. ఈ ప్రచారం కమ్యూనిటీలలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది మరియు స్వచ్ఛమైన, పరిశు భ్రమైన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రజలను భాగస్వాములను చేస్తుంది. ప్రతి ప్రధానోపాధ్యాయుడు %6% విద్యార్థి పరిశు భ్రతపై అవగాహన కల్పించడానికి, వ్యర్థాలను సరిగ్గా వేరు చేయడానికి మరియు పరిశుభ్రమైన దేశాన్ని సృష్టించడానికి శ్రమదానం చేయడానికి ప్రతిజ్ఞ చేస్తారు. స్వచ్ఛ భారత్ మిషన్ యొక్క చొరవ అయిన ' స్వచ్ఛతా హీ సేవ ', ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, "పరిశు భ్రత అందరి పని" అనే భావనను బలోపేతం చేయడం మరియు మహాత్మా గాంధీ 150వ జయంతి వేడుకలను దేశవ్యాప్త ప్రచారంతో ముగించడం లక్ష్యంగా పెట్టుకుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, అప్సర్, పారూ,రజిత ,సంజన, ఇందుజ, మంజుల, శ్రీజ, సౌజన్య,నిహారిక, కవిత , స్రవంతి, సాయి హర్ష,మమత,అనూష తదితరులు పాల్గొన్నారు.



## మాల్తుమ్మెద పిఏసిఎస్ తరపున

# ఆర్థిక సాయం అందజేత

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 18 జనం సాక్షి** మండలంలోని గోలిలింగాల గ్రామానికి చెందిన పిట్ల పోచమ్మ కొన్ని రోజుల క్రితం చనిపోవడం జరిగింది.దానితో పిఏసిఎస్ తరపున 5000 రూపాయలను ఫ్యునరల్ చార్జెస్ రూపాయలు నగదును సొసైటీ చైర్మన్ దుందిగల్ నర్సింహులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామకృష్ణయ్య,సొసైటీ సిబ్బంది యాదగిరి గౌడ్,గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.



## అమెరికా పర్యటన ముగించుకొని కరీంనగర్ కి విచ్చేసిన మాజీ డిప్యూటీ మేయర్ దంపతులకు ఘన సన్మానం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):** అమెరికా వాషింగ్టన్ డిసి లో జరిగిన గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ వారి ఆత్మీయ మహా సభ లో పాల్గొని అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని శుక్రవారం కరీంనగర్ కి విచ్చేసిన చల్ల దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ లకు ఎం.ఆర్ మునురుకాపు సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్ మునురుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు నాంచారి రాజయ్య , ప్రధాన కార్యదర్శి వేదాంతం సత్యనారాయణ, కోశాధికారి సత్యనారాయణ, మున్నూరు కాపు సంఘ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి గౌడ్, 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, 29వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెల్లోజి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పి.ఎ.సి.ఎస్.చైర్మెన్ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచుల జేఏసి జిల్లా అధ్యక్షుడు

**జనంసాక్షి.గంగాధర** మండలం.గంగాధర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు దూలం బాలాగౌడ్ సతమణి హేమలత మోకాలికి శస్త్రచికిత్స కావడంతో శుక్రవారం తాజా మాజీ సర్పంచుల జిల్లా జేఏసి అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం (సాగర్).మరియు జేఏసి నాయకులు శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. హేమలత త్వరగా కోలుకోని తిరిగి సాధారణ స్థితిలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి రాష్ట్ర నాయకులు శ్రీమల్ల మేఘరాజ్.ఎండి నజీర్ హుస్సేన్.జిల్లా నాయకులు వద్ధూరి ఆదిమల్లు. ఈశ్వరయ్య.తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా రాజ్ కుమార్

**మంథని, (జనంసాక్షి) :** బిసి సంక్షేమ సంఘం మంథని నియోజక వర్గ అధ్యక్షులుగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన తోట రాజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ ఉత్తర్వులు జారీ చేయగా.. జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం తన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గంలో బిసి సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర జిల్లా బాధ్యులకు రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# కార్యకర్తలే పార్టీకి బలం.. బలగం..

- బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగానే ఉంది..
- దమ్మున్న నాయకుడు కేసీఆర్
- అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పార్టీ
- పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు




**కోనరావుపేట(జనంసాక్షి):** బీఆర్ఎస్ సారథ్యంలో పటిష్టంగా ఉందనీ.. కార్యకర్తలే పార్టీకి బలం బలగమని, దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి గుర్తులు ఎవరు చెరుపలేరని, కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదితో ప్రభుత్వం ఏర్పాటు చేసి 22 నెలల్లో ప్రజల్లో తీవ్రంగా వ్యతిరేకత ను ఎదుర్కొంటుందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో మండల స్థాయి విస్తృత సమావేశాన్ని వారు ఏర్పాటు చేసి కార్యకర్తలతో మాట్లాడారు. ముందుగా మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తల తో మాట్లాడించారు. వారు చెప్పిన సలహాలను సూచనలను పరిగణలోకి తీసుకొని పార్టీని మరింత బలోపేతంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ నుండి వెళ్లినవారు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో పెద్ద పదవులు అనుభవించి ఇప్పుడు పదవి వ్యామోహంపై పార్టీ నుండి వెళ్లారని, ఒక్కరో.. ఇద్దరూ పార్టీ మారినంత మాత్రాన మాకు జరిగే నష్టం ఏం లేదన్నారు. ఇంకా మా పార్టీలో గులాబీ సైనికులు ఉన్నారని స్థానిక సంస్థలు పెట్టడానికే కాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని, కేవలం ఫోటోలకు ఫోజులకు పరిమితమే అవుతుందని, ప్రజా పాలన అంటే ప్రజలకు అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు. ప్రెస్‌మీట్‌లో అడిగిన ప్రశ్నలకే మలకపేట రిజర్వాయర్ కు నీళ్లు వదిలారని, వేములవాడలోనీ మూలవాగు రెండో వంతెన పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఫ్లెక్సీలలో ప్రతి మండలంలో ఆయా గ్రామాల్లో పెట్టిస్తే ఓరువలేని కాంగ్రెస్ నాయకులు మా పార్టీ కార్యకర్తలపై అనవసరపు కేసులు పెడుతున్నారన్నారు. విప్ ఆది శ్రీనివాస్ సొంత గ్రామమైన రుద్రంగిలో యూరియా కొరత ఉందని అడిగితే వెంటనే అక్కడికి యూరియా బస్తాలు పంపించారనీ... ఇది మీ ప్రజా పాలన ఒకరు చెబితే తప్ప మీకు పాలన అంటే ఏంటో తెలియడం లేదు. మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి గా తెలంగాణ ప్రజలకు పాలన అందించి అభివృద్ధి పథంలో తీసుకువెళ్తారని అన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రభాకర్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ రామ్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పరశురాములు, యూత్ నాయకులు జీవన్ గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- ఇంటర్మీడియట్ శాఖ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ చదివి విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలని, ప్రతి విద్యార్థి పై లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులు, అన్ని ఇంటర్ విద్యా సంస్థల ప్రతినిధులుతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా లెక్చరర్ లు అప్రమత్తంగా ఉంటూ గమనించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటర్ సంస్థలో రెగ్యులర్ గా శనివారం యూ.డి.ఐ.సి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. మనం పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు మెరుగ్గా వచ్చేలా లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జూనియర్ కళాశాల కు విద్యార్థుల హాజరు రెగ్యులర్ గా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు అందించిందని, ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ తన జూనియర్ కాలేజీలో చేపట్టాల్సిన మరమ్మత్తు, అభివృద్ధి పనుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ప్రిన్సిపల్స్ తో సమన్వయం చేసుకుంటూ ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, టీజీ డబ్ల్యూఐ డిసి ఈఈ అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలి డిసిపి కరుణాకర్

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలని, క్రమశిక్షణతో మంచి అలవాట్లను కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తామని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు. శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ చికితను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. క్రీడా రంగంలో రాణించాలని సూచించారు. క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధ్యం అవుతుందని తెలిపారు. వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ సుబ్బా రెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, కార్యదర్శి తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నేత కుమార్ కిషోర్, డివైస్ ఓ సురేష్, లక్ష్మణ్, తోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.






## నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం రవీందర్ ఘనంగా సన్మానించిన జిల్లా టిఎన్జీవో సంఘం

**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** పదోన్నతిపై పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిగా విచ్చేసిన ఎం. రవీందర్ ని పెద్దపల్లి జిల్లా (టీఎన్జీఓ) అధ్యక్షులు బొంకూరి శంకర్ వారి కార్యవర్గం కలిసి శుక్రవారం రవీందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ జిల్లా ఉద్యోగస్తులందరూ నిబద్ధతతో పని చేస్తూ అధికారులకు అన్ని కార్యక్రమాలలో సహకరిస్తారని, ప్రజా సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తారని, అలాగే అధికారులు ఉద్యోగులకు అండగా నిలవాలని, ప్రతి ఆఫీస్ ఒక కుటుంబంలా కలిసి పనిచేయాలని సూచించారు. అలాగే రవీందర్ మాట్లాడుతూ ఉద్యోగ సంక్షేమమే ధ్యేయంగా మరియు పని పట్ల నిబద్ధత కల్గిన ఉద్యోగులు గల పెద్దపల్లి జిల్లాకు విచ్చేయడం ఆనందంగా ఉందని, జిల్లాలోని హాస్టల్ ల అభివృద్ధికి కృషి చేస్తానని, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు శ్రీధర్, రాజేష్, టీఎన్జీఓ పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సంపత్, వెంకటస్వామి, సత్యానారాయణ,సంతోష్, అంజయ్య, శ్రీనులతో పాటు ఈ మధ్యే డైరెక్ట్ రిక్రూట్మెంట్ నుండి ఎన్నికైన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఆఫీస్ సిబ్బంది రాజశేఖర్, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## (ఎస్ జి ఎఫ్ ఐ)జోనల్ స్థాయి క్రీడలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు బంగారు పతకాలు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లోసోమవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ)జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ,కె .శ్రీనాథ్ 1500మీ బంగారు పతకం, బి. అక్షిత 400 మీ బంగారు పతకం, ఎస్. లోహిక 800 మీ కాంస్య పతకం,ఎస్.వరసిద్దు డిస్కస్ త్రో,షార్ట్ పుట్ కాంస్య పతకాలు సాధించి ప్రతిభ చాటారు. గెలుపొందిన విద్యార్థులకు( ఎం ఇ ఓ) సురేందర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్నామని అందుకే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీదేవి , ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి. మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

## మా భూములకు పట్టాలు మంజూరు చేయాలని అదనపు తహసీల్దార్ రాకేష్ కు వినతిపత్రం



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** గత 15 సంవత్సరాలుగా సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్న మాకు మండలంలోని చిన్నకల్వల గ్రామ శివారులోని సర్వే నంబర్ 248 లో ప్రభుత్వ అసైన్డ్ భూమిని సాగు చేసుకుని జీవిస్తున్నామని, ఇప్పటివరకు మాకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి భూభారతిని ఏర్పాటు చేసి నిరుపేదలకు ఉన్నటువంటి భూ సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తారన్న నమ్మకం ఉందని చిన్నకల్వల గ్రామానికి చెందిన దళితులు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మా యొక్క భూములకు పట్టా మంజూరు చేసి మా యొక్క కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

# గత సర్కార్ ప్లాట్లు అమ్ముకొని కోట్లు గడించింది.. సౌకర్యాలు కల్పిస్తామని మాట నిల్పుకోని.. సర్కార్..!



## అంగారిక టౌన్షిప్ సమస్యల పై డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట బాధితుల ధర్నా..

కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):

ప్రభుత్వ వెంచర్ కరీంనగర్ సమీపంలోని రామకృష్ణకాలనీలో 85 ఎకరాలలో 819 నివాస ప్లాట్లుగా చేసి "అంగారికా టౌన్షిప్" పేరిట అమ్ముకొని రూ. 147 కోట్లు గడించారని అంగారిక టౌన్షిప్ సమస్యల పై డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట బాధితుల ధర్నా చేశారు. ఈ సందర్భంగా అంగారికా టౌన్షిప్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్. రఘు శంకర్ రెడ్డి మాట్లాడుతూ... ఆ నాడు హామీ ఇచ్చిన మేరకు 3 సంవత్సరాలు గడిచినా రోడ్లు, డ్రైనేజీ, నీటిసదుపాయం, విద్యుత్ సౌకర్యం, ముఖద్వారం, పార్కు తదితర అభివృద్ధి పనులు చేయనందుకు నిరసనగా శుక్రవారం రోజు కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట "అంగారికా టౌన్షిప్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ధర్నా శిబిరానికి నేతృత్వం వహించిన అంగారిక అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్. రఘుశంకర్ రెడ్డి ప్రసంగిస్తూ 3 సంవత్సరాల క్రితం ప్లాట్లు వేలం వేసిన సందర్భంలో ప్రీబిడ్ సమావేశాలు నిర్వహించిన ఆనాటి కలెక్టర్ ఆర్.వి కర్ణన్, జె.సి శ్యాంప్రసాలాల్ టౌన్షిప్ ను కలసౌకర్యాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చి కరపత్రాలు, ఫ్లెక్సీలు, పత్రిక ప్రకటనల ద్వారా ప్రచారం గావించి ప్రజల్లో భ్రమలు కల్పించి 819 ప్లాట్లు అమ్ముకొని రూ.147 కోట్లు గడించారు. కాని 3 సంవత్సరాలు గడిచినా కనీస సౌకర్యాలు కల్పించక ప్లాటు యజమానులను వంచనకు గురిచేసారని ఈ విషయమై ఆనాటి మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను కలిసిన ప్రయోజనం లేకపోయినదని రఘుశంకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగారిక టౌన్షిప్ సమస్యలు పరిష్కరించాలని, జిల్లా మంత్రులు జోక్యం చేసుకోవాలని లేదా భవిష్యత్తులో దశలవారిగా తీవ్రమైన ఉద్యమాలను



నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 22 మాసాలు గడిచినా అధికారులు నాయకులకు ఎన్నిమార్లు విన్నవించినా స్పందన లేకపోవడం బాధాకరమని "అంగారికా టౌన్షిప్" ప్రధాన కార్యదర్శి చందా సత్యనారాయణ విచారం వ్యక్త పరిచారు. కలెక్టర్ , సుడా అధికారులు మిగిలిన 32 ప్లాట్లను ఇక్కడే అమ్మి వచ్చిన డబ్బుతో అభివృద్ధి పరుస్తామని తెలిపి, చివరకు ప్రభుత్వానికి లేఖ వ్రాయడం కాలయాపనే కాగలదని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని "అంగారికా టౌన్షిప్" ప్లాట్లు అమ్మితే వారు ఆశించిన లక్ష్యం కంటే ఎక్కువే డబ్బు వచ్చినదని, గజం కనీస ధర రూ. 6,000 పెడితే రూ. 22,000 వరకు అమ్ముడు పోయి ప్రభుత్వం డబ్బులు పోగు చేసుకున్నదని, ప్రైవేటు వ్యక్తులు లేఅవుట్ చేస్తే డి.టి.సి.పి, హెచ్.ఎమ్.డి.ఎ ప్రకారం లేకపోతే చర్యలకు ఉపక్రమించే ప్రభుత్వం అంగారికలో మాత్రం ఏ నిబంధనలు పాటించక ప్లాటు యజమానులను ఇబ్బందులకు గురిచేయడం భావ్యమా అని టౌన్షిప్ సలహాదారులు డా. జి. లక్ష్మణ మూర్తి, తుమ్మల రమేష్రెడ్డి, జి. జనార్ధన్రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా కరీంనగర్ జిల్లా మంత్రులు జోక్యం చేసుకొని ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా మాట్లాడి టౌన్షిప్లో తక్షణమే కనీస సౌకర్యాలు కల్పించాలని అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోట మోహన్రెడ్డి, కార్యదర్శి వోరుగంటి నర్సింహారెడ్డి, కోశాధికారి మారెపల్లి మల్లారెడ్డి లు కోరారు. ఈ ధర్నా శిబిరంలో సుమారు 200 మంది ప్లాటు యజమానులు పాల్గొని వారి ఆవేదనను వ్యక్తపరిచారని అంగారికా టౌన్షిప్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్. రఘు శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ.నరసింహ రెడ్డి, ఎం. మల్లారెడ్డి, జి. లక్ష్మణ మూర్తి, టి.రమేష్ , జి.జనార్ధన్ రెడ్డి, 200 మంది సభ్యులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ బతుకమ్మ వేడుకల్లో

# సందడి చేసిన సినీ హీరో శ్రీకాంత్

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 19 (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగను చాలా వైభవంగా జరుపుకుంటారని ప్రకృతిని ఆరాధించేటువంటి గొప్ప పండుగని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ తో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సందడిగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ బతుకమ్మ ఉత్సవ్ వేడుకలకు ఆత్మీయ అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో బతుకమ్మ పండుగకు చాలా ప్రత్యేకత ఉన్నదని మహిళలకు చాలా విశిష్టమైనదని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పండుగలను చాలా వైభవంగా నిర్వహించుకోవాలని తెలుపుతూ ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించాలని గుర్తు చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అందిస్తున్నటువంటి విద్యా విధానం చాలా ఆదర్శనీయమైనదని ప్రముఖంగా విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి ధృఢ సంకల్పం చాలా ఆదర్శనీయమని కొనియాడుతూ వారి సారథ్యంలో విద్యాసంస్థలు చాలా దిగ్విజయంగా కొనసాగడమే కాకుండా విద్యార్థులకు అత్యుత్తమ భవిష్యత్తును అందజేస్తున్నదని, కరీంనగర్లో నిర్వహిస్తున్న తన చిత్ర షూటింగ్లో భాగంగా ఈ పాఠశాలకు రావడం చాలా గర్వకారణం అని, ప్రతి వృత్తిలో కష్టం ఉంటుందని ఆ కష్టం అనుభవించిన వారికి విజయం తప్పనిసరిగా వరిస్తుందని చెప్పారు. కార్యక్రమ నిర్వహకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఆల్ఫోర్స్ లో సంస్కృతి సంప్రదాయం పాటించడం ఒక గొప్ప ఆనవాయితి అని ఆ ఆనవాయితిని ఈ సంవత్సరం బతుకమ్మ పండుగ ద్వారా మరోసారి పాటించడం జరిగినదని తెలుపుతూ సినీ రంగంలో అతి తక్కువ కాలంలో ప్రజల అభిమానాన్ని చురగొన్నటువంటి గొప్ప హీరో శ్రీకాంత్ ని ప్రముఖంగా వారి పాత్రలు చాలా విభిన్నంగా ఉంటాయని ప్రశంసించారు. ప్రతిష్టాత్మక అవార్డ్స్ పొందిన వారు భవిష్యత్తులో మరిన్ని అద్భుత సినిమాలు తీయాలని వారు కోరారు. ప్రాంగణానికి విచ్చేసినటువంటి వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సిపిఆర్పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

◆ డాక్టర్ పూర్ణచంద్రరావు

**కోనరావుపేట(జనంసాక్షి):**

సిపిఆర్పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ పూర్ణచంద్రరావు తెలిపారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో టైలరింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,హోమ్ ఎయిడ్ హెల్త్ కోర్సులు ఉచితంగా అందిస్తున్నారు.ఈ శిక్షణలో భాగంగా కరీంనగర్ నగునూర్ ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ అనస్తీషియా నిపుణులు డాక్టర్ పూర్ణ చందర్రావు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సడెన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు సిపీఆర్ (కార్డియోపల్మోనరీ రిససిటేషన్) చాలా కీలకమని,అత్యవసర సమయాల్లో వైద్య సాయం అందేలోపే మన చుట్టూ ఉన్నవారు సిపీఆర్ చేయగలిగితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ ఈ నైపుణ్యం నేర్చుకోవాలని తెలిపారు. శిక్షణార్థులకు సిపీఆర్ పద్ధతిపై అవగాహన కల్పించారు. సందేహాలను నివృత్తి చేశారు.సిపీఆర్ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు,సాధారణ గాయాల సమయంలో వెంటనే తీసుకోవాల్సిన చర్యలు,రక్తస్రావం ఆపే పద్ధతుల గురించి కూడా ఆయన సూచనలు ఇచ్చారు.ఆరోగ్యం,ప్రాణరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర సమాజానికి అత్యంత అవసరమని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి, ఆర్గనైజర్ సరిత, ప్రిన్సిపల్ మహేష్, శిక్షణార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఎఫ్.ఆర్.ఎస్, పాఠశాలలో వసతుల కల్పన, అకాడమిక్ ప్రోగ్రెస్ పై వివరాలు తెలుసుకుని కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ లలో ఎఫ్.ఆర్.ఎస ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని, ప్రతి రోజూ కనీసం 90 శాతం మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు గైర్హాజరయ్యే విద్యార్థులను రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు.ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ లలో విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులకు మంచి విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాడమిక్స్ పరంగా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డీఈవో మాధవి, జి.ఈ.సి.ఓ.కవిత, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా నందు 27 మంది యువతకు ఉపాధి లభ్యం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** టాస్క్ సెంటర్ నందు నేడు ఏర్పాటు చేసిన జాబ్ మేళా నందు 27 మంది యువతకు ఉపాధి లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం పెద్దపల్లి ఎంపీడీవో ఆవరణలో ఉన్న రీజనల్ టాస్క్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు.టాస్క్ సెంటర్లో జరుగుతున్న ఇంటర్వ్యూల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టెలీ పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ నందు కస్టమర్ సర్వీస్ అసోసియేషన్ కంటెంట్ మోడల్ అండ్ లిస్ట్ పోస్టుల భర్తీ చేసేందుకు జాబ్ మేళా నిర్వహించామని అన్నారు.ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 117 మంది విద్యార్థులు హాజరు కాగా 27 మంది అభ్యర్థులను ఎంపిక చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు.జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు,టాస్క్ ఇంచార్జి కౌసల్య,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో బాధితులకు అండగా యంత్రాంగం పని చేయాలి

**పోక్సో యాక్ట్ , జువెనల్ జస్టిస్ యాక్ట్ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** పోక్సో బాధితులకు అండగా యంత్రాంగం పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోక్సో యాక్ట్ , జువెనల్ జస్టిస్ యాక్ట్ పై పోలీస్ , సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ బాలికలపై లైంగిక దాడుల చేసే క్రూరులను అత్యంత కఠినంగా శిక్షిస్తూ వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పోక్సో యాక్ట్ ప్రవేశ పెట్టిందని అన్నారు.పోక్సో యాక్ట్ బాధితులకు బాసటగా పనిచేయాలని కోరారు.బాలికలు భయంతో లైంగిక దాడుల జరిగినప్పటికీ తల్లి దండ్రులకు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉంటారని, వారిలో ధైర్యం కల్పించి నిందితులకు శిక్ష పడేలా అధికార యంత్రాంగం పని చేయాలని అన్నారు. బాధితులకు మనోధైర్యం కల్పించాలని అన్నారు. బాలికలపై జరిగే లైంగిక దాడుల గురించి సమాచారం ఎవరైనా సెక్షన్ 19 ప్రకారం స్థానిక పోలీసులకు రిపోర్ట్ చేయవచ్చని తెలిపారు. చట్టం సంబంధించిన కేసు డాక్యుమెంట్ వివరాలు పిల్లలకు అర్థమయ్యే రీతిలో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. పోక్సో యాక్ట్ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాదక ద్రవ్యాల వినియోగ నష్టాల పై ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన ఆటో వాహనాన్ని (కలెక్టరేట్ ప్రాంగణంలో) జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. కరుణాకర్,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ఏ.సి.పి. కృష్ణ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సదరం క్యాంప్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** గోదావరిఖని ఆసుపత్రి నందు సదరన్ క్యాంప్ నిర్వహణకు కట్టడితమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యూ.డి.ఐ.డి కార్డు ల జారీకు సదరన్ క్యాంపుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ జారీ సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, క్యాంపు నిర్వహణ వివరాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన సదరన్ సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి కార్డు జారీ అంశంలో ఆలస్యం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు.క్యాంపుల సందర్భంగా ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ దివ్యాంగుల అంగవైకల్య శాతం నిర్ధారణ పక్కాగా ఉండాలని అన్నారు.సదరన్ క్యాంపు నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన మేర వసతులు కల్పించాలని, క్యాంపు నిర్వహణ దివ్యాంగులు ఎదురు చూసేందుకు రూము, అవసరమైన కుర్చీలు, సమీపంలో దివ్యాంగులు వినియోగించేలా టాయిలెట్ ఇతర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని , జిజిహెచ్ ఆర్ ఎం ఓ డాక్టర్ రాజు,ఈడిఎం కవిత, ఏ .పి.యం.రమాదేవి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ప్రీ ప్రైమరీ విద్యార్థుల ముందస్తు బతుకమ్మ సంబరాలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చిన్నారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, ఆటలతో మురిసిపోయారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ – కరెస్పాండెంట్ రజనీ దేవి దంపతులు పాల్గొని, బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. “బతుకమ్మ తెలంగాణ ఆత్మ, ప్రకృతి సోయగాల ప్రతీక. చిన్నారులు పండుగల సారాన్ని తెలుసుకోవడం, ఆనందంతో పాటుగా సంప్రదాయాలను నేర్చుకోవడం ఎంతో ముఖ్యమనీ, పిల్లలకు ఆటల రూపంలోనే సంప్రదాయాలు, విలువలు నేర్పించడం ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయినీలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంతోషాన్ని పంచుకున్నారు.పూల సోయగాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ “ప్రతి పండుగను ఇలాగే సాంప్రదాయబద్ధంగా పిల్లలతో కలిసి జరుపుకోవడం గాయత్రి విద్యానికేతన్ ప్రత్యేకత” అని తెలిపి, విద్యార్థుల్లో పండగల పట్ల అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించిన గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.




## తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ

- మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి
- ట్రినిటీ డిఎడ్ బిఎడ్ కళాశాలలో అలరించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని మాజీ మున్సిపల్ చైర్మన్ రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ డిఎడ్ బి.ఎడ్ కళాశాలలో శుక్రవారం జరిగిన ముందస్తు బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినిలతో బతుకమ్మను ఎత్తుకొని ర్యాలీగా బయలుదేరి కళాశాల ప్రాంగణంలో ఉంచి బతుకమ్మ పాటలతో దరువు వేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి మన సంస్కృతికి వారధి అయినటువంటి బతుకమ్మ పండుగను తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలలో అతిపెద్ద పండుగ అని కొనియాడారు ఇలాంటి పండుగను వేరే ప్రాంతీయులు ఇతర సంస్కృతిక కార్యక్రమాలను ఇందులో ఇందులో నిర్వ ఇస్తున్నారని అది సరికాదని మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్లాలని కాపాడుకోవాలని దాండియా నృత్యాలు ప్రధానం కాదని పేర్కొన్నారు.. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ పారె నీటి ప్రవాహం లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుర్ర తిరుపతి రజని జయపాల్ దిలీప్ శర్మ హరి మధుకర్ పి తిరుపతి రమేష్ అనురాధ సుజాత శారద తదితరులు పాల్గొన్నారు.

